APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | సోమవారం 19 అక్టోబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 110 | ఎడిటర్ : జీలే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-



## సౌదీ అరేబియాలోని భారతీయులకు అలర్ట్

- భద్రతా నిబంధనలు పాటించాలంటూ ఆదేశం
- హౌతీ తిరుగుబాటుదారుల దాడులతో సౌదీలోని భారతీయ కార్యాలయం అడ్వైజరీని జారీ
- అత్యవసర హెచ్చరికలు వస్తే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

## గవర్నర్‌ను కలిసిన జగన్



- స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార పక్షం అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదు
- ఎన్నికల ప్రక్రియకు కేంద్ర బలగాల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఓటమి భయంతోనే చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టీకరణ

**అమరావతి**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. సమావేశం అనంతరం జగన్ మీడియాలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని - మిగతా3లో

# ముగిసిన గడువు



- పలుచోట్ల నామినేషన్లు వేయని వైఎస్సార్సీపీ అభ్యర్థులు
- మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది
- మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పణ
- కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు

**అమరావతి**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పరిసమాప్తమైంది. మూడు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామపత్రాలు సమర్పించారు. కొన్నిచోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేదు. మరికొన్ని చోట్ల ఆలస్యంగా వెళ్లడంతో నామపత్రాలను అధికారులు తిరస్కరించారు. అలానే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పలు చోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థుల నామినేషన్లు దాఖలు అవ్వలేదు. పల్నాడు జిల్లా గురజాలలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఒక్క నామినేషన్ కూడా సమర్పించలేదు. అటు నిర్దేశిత గడువులోగా నామినేషన్ సమర్పించలేని కారణంగా పిడుగురాళ్ల మున్సిపాలిటీ ఛైర్మన్ పదవికి పోటీ చేసే అవకాశాన్ని వైఎస్సార్సీపీ అభ్యర్థి షేక్ అబ్దుల్లా కోల్పోయారు. 20 నిమిషాలు ఆలస్యంగా - మిగతా3లో



## సీఈసీని ఎవరూ కాపాడలేరు

- వెంటనే సర్‌ను నిలిపివేయాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- ఎన్నికల సంఘం వ్యవస్థలో సమూల మార్పులు చేపట్టాలని కాంగ్రెస్ మరోసారి డిమాండ్



## మా తీర్పు కాగితాలకే పరిమితం కావాలా?

- రుతుక్రమ ఆరోగ్యంపై రాష్ట్రాల నిర్లక్ష్యం
- సుప్రీం కోర్టు సీరియస్
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించిన చారిత్రాత్మక తీర్పు అమలుపై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్లక్ష్యంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం

## ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

- నీటి వృథాను అరికడితేనే సంక్షోభానికి కళ్లెం!
- ఎల్‌నినో పరిస్థితుల్లో రానున్న రోజుల్లో నీటి కొరత తలెత్తే అవకాశం ఉంది
- ఈ నేపథ్యంలో నిపుణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచిస్తున్నారు



## ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

వైసీపీనే క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తోందని పల్లా ఆరోపణ

జగన్‌పై ఉన్న కేసులను గుర్తు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



**అమరావతి**

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పన్నిన రాజకీయ ఎత్తుగడ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తూ, మరోవైపు శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మండిపడ్డారు. జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామా - మిగతా3లో



## ఓట్ల చోరీకి పాల్పడుతున్న వారికి శిక్ష తప్పదు

- ఓటు చోరీకి మోదీ ప్లాన్.. అమిత్ షా అమలు
- సీఈసీ ద్వారా కార్యరూపం
- గోవాలోని మర్గావ్‌లో జరిగిన కాంగ్రెస్ గోవ్ రక్షోన్ యాత్రలో రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగాన్ని పరిరక్షించే శక్తి
- ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ, షా, జ్ఞానేశ్ కుమార్‌లను వదిలిపెట్టేది లేదు

### ఎన్నికల ప్రవర్తనా నియమావళి..

# ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

- ప్రవర్తనా నియమావళిని రూపొందించిన ఎన్నికల సంఘం
- కచ్చితంగా పాటించాల్సిందే
- ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది
- అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందే.



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల పోరు మొదలైంది. నగరపాలక సంస్థ ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్లు వేసి ప్రచారానికి సిద్ధమయ్యారు. అయితే ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది. అభ్యర్థులు, అతని అనుచరులు, రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఇది అమలులో ఉంటుంది. అభ్యర్థులు కులాలు, మతాలు లేదా భాషల మధ్య విభేదాలు సృష్టించకూడదు. అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనకూడదు. జాతి, మతం, కులం, ప్రాంతం ప్రాతిపదికగా ఓటు వేయమని అడగరాదు. ఆలయాలు, మసీదు, - మిగతా3లో

# తెలుగు స్వరం
సామాన్యుడి గుండె చప్పుడు

# రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## నలుగురు దాటితే.... యాక్ట్ అమలే..!!

....ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు పటిష్ట చర్యలు

....జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలు

.....నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఎస్పీ సతీష్ కుమార్



# వన్ బై వన్... త్రిబుల్‌లో వన్స్ మోర్ రిజల్ట్..!



త్రిబుల్ ఎలక్షన్ లలో....తీర్పు తిరగ రాద్దాం..!!

.....28 నెలల్లోనే....కూటమి అంటే ఏంటో చూపించాం..!!

.....స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి.

....రొద్దం, పెనుకొండ మండలాల నాయకులతో... పార్టీ కార్యాలయంలో సమావేశం.

పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన... మంత్రి సవితమ్మ.





## అలిమినేని కోట పసుపు మయం..!!

భారీ ఊరేగింపుతో మున్సిపల్ ఎన్నికల చైర్పర్సన్, వార్డు కౌన్సిలర్ల నామినేషన్.

ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో పట్టణంలో పసుపు కలమధ్య ఎన్నికల కోలాహాలం.

నాయకులు కార్యకర్తల నృత్యాలు బానిసంచా పేలుళ్ల సందడి



**కళ్యాణదుర్గం, అక్టోబర్ 18, తెలుగు స్వరం.**

కళ్యాణదుర్గం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కూటమి చైర్‌పర్సన్, కౌన్సిలర్ అభ్యర్థులు ఆదివారం అట్టహాసంగా ర్యాలీ నిర్వహించి నామినేషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. టిడిపి నాయకులు అవినాష్ చౌదరి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, నాయకులు పసుపు టవాలును గాల్లో తిప్పుతూ సందడి చేశారు. పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం అభ్యర్థులు, పార్టీ శ్రేణులు ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. కూటమి చైర్‌పర్సన్ అభ్యర్థి బుట్నా లక్ష్మీ తిమ్మరాజుతో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు ఎమ్మెల్యే సురేంద్రబాబుతో కలిసి నామినేషన్లు దాఖలు చేశారు. చైర్‌పర్సన్ అభ్యర్థి నామినేషన్ పత్రాలను ఎమ్మెల్యే సురేంద్రబాబు రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ - మిగతా3లో

## రాజకీయ నేతగా.... రంగంలోకి విద్యా నేత..!!

....తెలుగుదేశం పార్టీలో కొత్త ఒరవడికి శ్రీకారం.

....ఓ విద్యాసంస్థల అధినేతకు జెడ్పిటిసి ఛాన్స్.

...తెలుగు తమ్ముళ్ల కుమ్ములాట ఫలితమే కొత్త ముఖానికి చోటు.

....సీనియర్ నాయకుల్లో అసంతృప్తి

**ఓబులదేవరచెరువు (అక్టోబర్19) తెలుగు స్వరం.**

ఓడి చెరువు మండలం జడ్పిటిసి అభ్యర్థి కోసం తెలుగుదేశం పార్టీ కొత్త ఒరవడికి శ్రీకారం చుడుతోంది.ఇందులో భాగంగా ఓడి చెరువు మండల కేంద్రంలోని ఓ విద్యాసంస్థల అధినేతకు జడ్పిటిసి అభ్యర్థి ఛాన్స్ కు ఆ పార్టీ పెద్దలే ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.జడ్పిటిసి అభ్యర్థి ఛాన్స్ కోసం పలువురు టిడిపి నాయకులు టికెట్ ఆశిస్తున్నా.... వారందరినీ కాదని విద్యాసంస్థల అధినేతతో రహస్యంగా పార్టీ పెద్దలు మంతనాలు జరిపినట్లు సమాచారం.అయితే మొదట్లో సదరు విద్యాసంస్థల చైర్మన్ సుముఖత చూపకపోయినప్పటికీ నియోజకవర్గ పార్టీ పెద్దలతో ఫోను ద్వారా సంప్రదింపులు జరిపి ఒప్పించినట్లు కూడా స్థానికంగా చర్చ జరుగుతోంది.అయితే ఇప్పటివరకు టిడిపిలో సభ్యత్వం కూడా లేని కొత్త ముఖాన్ని పరిచయం చేసి జడ్పిటిసి పోటీకి సిద్ధపడితే సీనియర్ నాయకులు అసంతృప్తికి లోనయ్యే ప్రమాదం ఉంది.ఇప్పటికే కొంతమంది సీనియర్ నాయకులు తమకే జెడ్పిటిసి అభ్యర్థి స్థానం కావాలని ప్రయత్నాలు చేస్తున్నారు.ఒకవేళ కొత్త వ్యక్తికి జడ్పిటిసి పోటీ అవకాశం కల్పిస్తే కొన్నేళ్లుగా పార్టీ కోసం, అభివృద్ధి కోసం పాటుపడిన సీనియర్ నాయకులు అసంతృప్తి వ్యక్తపరిచే అవకాశం కూడా ఉంది. వారందరూ కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి కోసం వంద శాతం పనిచేసి గెలుపు కోసం ప్రయత్నాలు చేస్తారో లేదో అని అనుమానాలు కూడా చర్చకు లేవనెత్తుతు న్నాయి.అంతేకాకుండా - మిగతా3లో



# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

-మొదటిపేజీ తరువాయి

తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. "ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం" అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన



పిలుపునిచ్చారు.

### ఈసీల నియామకంపై తప్పుచేశాం: పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేతాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. "గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. "పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని జగన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు.

## వన్ బై వన్... త్రిబుల్‌లో వన్స్ మోర్ రిజల్ట్..!,



పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. రొద్దం, పెనుకొండ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పెనుకొండలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 28 నెలల్లోనే నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం కావాలంటే సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా కూటమి అభ్యర్థులు గెలుపొందాలని ఆమె పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు, సర్పంచ్‌లకు నిధులు సక్రమంగా అందించలేదని ఆరోపించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల అమలుకు స్థానిక సంస్థల్లో కూటమి ప్రజాప్రతినిధులు ఉండటం ఎంతో అవసరమన్నారు. యువతకు సైతం రాజకీయాల్లో తగిన అవకాశాలు కల్పిస్తూ, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓటర్ల మద్దతు కూడగట్టాలని పిలుపునిచ్చారు.వైసీపీ నాయకులు ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే నైతిక హక్కును కోల్పోయారని మంత్రి విమర్శించారు. ఇతర రాష్ట్రాల నుంచి జనాలను తీసుకొచ్చి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ంంంంంఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ డైరెక్టర్లు శ్రీనివాసులు,కేశవయ్య, ఐఎ ఆంజనేయులు సీనియర్ నాయకులు మాధవనాయుడు నారాయణ స్వామి చంద్ర మౌళి కన్వీనర్ లు ప్రసాద్ నరహరి సింగిల్ విండో అధ్యక్షుడు వీరాంజినేయులు, రామచంద్ర,టైలర్ ఆంజనేయులు నరసింహులు . రొద్దం, పెనుకొండ మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## రాజకీయ నేతగా....రంగం లోకి విద్యా నేత..!!

-మొదటిపేజీ తరువాయి

సీనియర్లను కాదని కొత్త వ్యక్తులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తే ఆశావాహులు ప్రస్తుత ఎన్నికల్లో టిడిపికి వ్యతిరేకంగా పనిచేసేందుకు కూడా సిద్ధపడినట్లు సమాచారం.అలాగే ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసి, కష్టపడిన వారికి అన్యాయం జరుగుతోందనే విషయం అధిష్టానం దృష్టికి వారు తీసుకువెళ్తారనేది కూడా తెలుస్తోంది.ఏది ఏమైనప్పటికీ జడ్పిటిసి పోటీ కోసం కొత్త ముఖానికి చోటు కల్పిస్తారా..... లేదా సీనియర్ నాయకుల్లో ఎవరో ఒకరిని బరిలోకి




దింపుతారా అనేది ప్రస్తుతం ఓడి చెరువు మండలంలో హాట్ టాపిక్ గా మారింది.ఈ ఉత్కంఠకు తెరపడాలంటే కొద్ది రోజులు వేచి ఉండాల్సి ఉంది.

## నలుగురు దాటితే.... యాక్ట్ అమలే..!!

**పుట్టపర్తి, అక్టోబర్ 18 (సీమవార్త బ్యూరో) తెలుగు స్వరం.** మున్సిపల్, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉన్నాయని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ఈ ఆంక్షలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. అమలులో ఉన్న ఆంక్షలకు విరుద్ధంగా నలుగురికి మించి గుమిగూడరాదని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టి, వివాదాలకు దారితీసే ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు సంయమనం పాటిస్తూ, ఎలాంటి వివాదాలకు, ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, యువత, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## అలిమినేని కోట పసుపు మయం..!!



-మొదటిపేజీ తరువాయి

నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వైపి రమేష్, జెల్లీ కార్తీక్, బుట్నా తిమ్మరాజు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బాల్యం రాజేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీతో పట్టణంలో ఎన్నికల సందడి నెలకొంది.

కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల వివరాలు: 1వ వార్డు: నల్లబోతుల కృష్ణమోహన్ --- దొడగట్ట, 2 వ వార్డు: హెచ్. హనుమంతు --- దొడగట్ట,3వ వార్డు: ఏ. అన్నపూర్ణ --- ఒంటిమిద్ది
4వ వార్డు: వీ. సత్యనారాయణ --- ఒంటిమిద్ది, దేవాదులకొండ
5వ వార్డు: ఊటంకి వెంకటలక్ష్మి --- ముదిగల్లు, 6వ వార్డు: బంట్రోతు శైలజ --- ముదిగల్లు
7వ వార్డు: పెంటల వాణి --- పార్వతీనగర్,8వ వార్డు: కొండోజీ సునీత --- మారెంపల్లి ఈస్ట్
9వ వార్డు: పి. గంగరాజు --- మారెంపల్లి వెస్ట్,10వ వార్డు: ఎన్. వెంకటరమణ --- అనంతపురం రోడ్డు నుంచి టీ సర్కిల్ వరకు,11వ వార్డు: తిమ్మరాజమ్మ --- రెవెన్యూ కాలనీ,12వ వార్డు: రేవతి --- విద్యానగర్,13వ వార్డు: గోళ్ల హసీనా బేగం --- గుండ్లప్పదొడ్డి
14వ వార్డు: రామాంజనేయులు --- జయనగర్,15వ వార్డు: నాగమణి --- ఎర్రనేల వీధి
16వ వార్డు: సుగేపల్లి త్రివేణి --- కమ్మాన్ చెట్ల వీధి
17వ వార్డు: సల్ల నవిత --- వడ్డే కాలనీ,18వ వార్డు: అరుణ యాదవ్ --- వడ్డే కాలనీ సచివాలయం నుంచి శంకరప్ప తోట వరకు,19వ వార్డు: పావని --- శంకరప్ప తోట,20వ వార్డు: అచ్చువల్లి అనిత --- ముత్యాలమ్మ గుడి వీధి, సౌత్ స్కూల్ ప్రాంతం,21వ వార్డు: పూజారి ఆశా --- బోయ వీధి, సిద్ధప్ప వంక వీధి,22వ వార్డు: వీటీ శ్వేత --- మేడా వీధి
23వ వార్డు: బాల సోము --- కోట వీధి ఎడమవైపు నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు
24వ వార్డు: ఎస్. పార్వతమ్మ --- కోట వీధి కుడివైపు, కన్నెపల్లి రోడ్డు,25వ వార్డు: పూజారి మహేష్ --- రాచప్ప బావి వీధి
26వ వార్డు: ఇమ్రాన్ ఖాన్ --- రాచప్ప బావి వీధి ఎడమవైపు, మారెమ్మ గుడి సమీపం
27వ వార్డు: పూల వెంకటేషులు --- కుమ్మర వీధి, పాత ఎస్సీ కాలనీ,28వ వార్డు: గెల్లి వెంకట కార్తిక్ --- ఉలిగన్న రాము ఇంటి నుంచి గాజుల వీధి, మేడా వీధి కుడివైపు,29వ వార్డు: జె. అన్వర్ బాషా --- గరీబ్ నగర్, పాత మార్కెట్,30వ వార్డు: ఎం. ఈశ్వరమ్మ --- ఎస్సీ కాలనీ
31వ వార్డు: ఇటుకల రామాంజనేయులు --- ఎన్టీఆర్ కాలనీ, గరీబ్ నగర్
32వ వార్డుఅభ్యర్థి: బేరీల గోవిందప్ప --- గూబనపల్లి. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎంపీపీ రేసులో కోళ్ల కృష్ణారెడ్డి

**- వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి..**

**అయినా పదవుల కేటాయింపులో నిరాశేనా?**



**ఓబులదేవరచెరువు, అక్టోబర్ 19 (తెలుగు స్వరం) :** శ్రీ సత్యసాయి జిల్లా, ఓబులదేవరచెరువు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీపీ పదవి కోసం రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈ క్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు కోళ్ల కృష్ణారెడ్డి పేరు ఎంపీపీ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేసిన ఆయనకు ఈసారి అవకాశం దక్కుతుందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.

### రెండు పర్యాయాలు మండల కన్వీనర్‌గా సేవలు..

కోళ్ల కృష్ణారెడ్డి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి రాజకీయాల్లో చురుగ్గా ఉంటూ వస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయడంతోపాటు, ఓబులదేవరచెరువు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని చెబుతున్నారు.రెండు పర్యాయాలు వైసీపీ మండల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆయన, నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారని పార్టీ వర్గాలు గుర్తుచేస్తున్నాయి. ప్రజలతో మమేకమవుతూ, పార్టీలకు అతీతంగా తనకు తోచిన సహాయం చేస్తూ మండలంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు.

### పార్టీ కోసం పనిచేసినా.. పదవుల విషయంలో నిరాశేనా?

దాదాపు రెండు దశాబ్దాలుగా పార్టీకి అండగా నిలుస్తూ, వివిధ ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసినప్పటికీ, తనకు తగిన రాజకీయ అవకాశం దక్కలేదనే అసంతృప్తి ఆయన అనుచరుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఎమ్మెల్యే, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ తదితర స్థానాలకు సంబంధించిన ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేసినా, పదవుల కేటాయింపు విషయంలో ఆయనకు నిరాశ ఎదురైందనే అభిప్రాయం స్థానిక రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.పార్టీ అవసరాల కోసం ఆయన సేవలను వినియోగించుకుంటున్న నాయకత్వం, పదవుల విషయంలో మాత్రం తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్న చర్చ కూడా అనుచరుల్లో సాగుతోంది. అయితే, ఈ అంశంపై పార్టీ అధిష్ఠానం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన వెలువడలేదు.

### ఈసారైనా అవకాశం దక్కేనా?

ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీపీ పదవిపై ఆశలు పెట్టుకున్న కోళ్ల కృష్ణారెడ్డికి ఈసారి పార్టీ నాయకత్వం అవకాశం కల్పిస్తుందా? లేదా గతంలో మాదిరిగానే నిరాశ ఎదురవుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. దీర్ఘకాలంగా పార్టీకి చేసిన సేవలు, మండల స్థాయిలో ఉన్న పరిచయాలు, కార్యకర్తలతో ఉన్న అనుబంధం తనకు అనుకూలంగా మారుతాయని ఆయన మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.వైసీపీలో తనదైన గుర్తింపు సంపాదించుకున్న కోళ్ల కృష్ణారెడ్డి ఎంపీపీ రేసులో ఉన్నారన్న ప్రచారం నేపథ్యంలో, ఆయనకు అవకాశం కల్పించాలని కోరుతూ పార్టీ శ్రేణుల్లో మద్దతు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. చివరకు పార్టీ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? సీనియర్ నాయకుడి సేవలకు గుర్తింపు లభిస్తుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

## పెనుకొండ 1వ వార్డు నుంచి టీడీపీ అభ్యర్థిగా హనుమంత్ యాదవ్ నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. ఆదివారం నామినేషన్లకు చివరి రోజు కావడంతో వివిధ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో భాగంగా పెనుకొండ మండలం ఇస్లాపురం గ్రామానికి చెందిన హనుమంత్ యాదవ్ 1వ వార్డు నుంచి టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ సమర్పించారు. గత ఎన్నికల్లో ఇదే వార్డు నుంచి గీతా హనుమంత్, వైసీపీ అభ్యర్థి సుజాత గోపాల్‌పై 170 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ప్రస్తుతం అదే వార్డు నుంచి హనుమంత్ యాదవ్ టీడీపీ అభ్యర్థిగా బరిలో నిలవడంతో వార్డులో ఎన్నికల సందడి నెలకొంది.

## పెనుకొండ 12వ వార్డు టీడీపీ అభ్యర్థిగా హేమలత నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుంచి టీడీపీ అభ్యర్థిగా హేమలత నామినేషన్ దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల బరిలో నిలిచిన ఆమె వార్డు నుంచి పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వివిధ వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల సందడి నెలకొంది.

## పెనుకొండలో జనసేన తరఫున నలుగురు కౌన్సిలర్ అభ్యర్థులు



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున నాలుగు వార్డులకు కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 1వ వార్డు నుంచి నక్కల విజయ్ కుమార్, 2వ వార్డు నుంచి అన్నదమ్ములైన లోకేష్, అనిల్, 13వ వార్డు నుంచి జనసేన నాయకుడు కె. శబరీష్ సతీమణి వి. సాహితీ నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు కె. శబరీష్ మాట్లాడుతూ.. వార్డుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. జనసేన అభ్యర్థులకు ప్రజలందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెనుకొండ నామినేషన్ల ప్రక్రియలో పోలీసుల సమర్థవంతమైన సేవలు



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారు. నామినేషన్లకు చివరి రోజు ఆదివారం కావడంతో పెనుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ పార్టీల నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ క్రమంలో ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టారు. పోలీసుల సమన్వయం, ముందస్తు జాగ్రత్తలతో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. విధి నిర్వహణలో పోలీసులు చూపిన చొరవపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల సీఐ శేఖర్, సోమందేపల్లి సీఐ సుధాకర్ యాదవ్, పరిగి ఎస్సై రంగడు యాదవ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండలో మూడు రోజుల్లో 119 నామినేషన్లు!

### కౌన్సిలర్ స్థానాలకు 109.. ఛైర్మన్ పదవికి 10 నామినేషన్లు





పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం: పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మూడు రోజుల పాటు కొనసాగగా, చివరి రోజైన ఆదివారం అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు కౌన్సిలర్ స్థానాలకు 109, ఛైర్మన్ పదవికి 10 నామినేషన్లు నమోదయ్యాయి. మొత్తం 119 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కౌన్సిలర్ స్థానాలకు పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి నామినేషన్లు వచ్చాయి. టీడీపీ నుంచి 51, వైసీపీ నుంచి 39, జనసేన నుంచి 4, బీజేపీ నుంచి 3, స్వతంత్ర అభ్యర్థులుగా 7, ఇతరులుగా 5 నామినేషన్లు నమోదయ్యాయి. మిగిలిన పార్టీల నుంచి కూడా నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు .ఛైర్మన్ పదవికి కాంగ్రెస్ నుంచి ఒకటి, టీడీపీ నుంచి మూడు, వైసీపీ నుంచి రెండు, స్వతంత్ర అభ్యర్థులుగా మూడు, ఇతరుల నుంచి ఒక నామినేషన్ నమోదు అయ్యాయి.మూడు రోజుల పాటు సాగిన నామినేషన్ల ప్రక్రియతో పెనుకొండలో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడంతో ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారింది.

## పెనుకొండ నామినేషన్ల ప్రక్రియలో వైద్య సిబ్బంది సేవలు




**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో వైద్య సిబ్బంది తమ సేవలను అందించారు. ఆదివారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి అనుచరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న సమయంలో ఇబ్బంది లేకుండా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి తమ విధులను నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ... వీనా జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏఎన్ఎం పర్వీన్ బేగం, ఆశా కార్యకర్త అలివేలమ్మ విధుల్లో పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా తమకు కేటాయించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ సేవలందించారు. ఎన్నికల విధుల్లో వివిధ శాఖల సిబ్బంది భాగస్వామ్యం కావడం ద్వారా ప్రక్రియ నిర్వహణలో తమ వంతు సహకారం అందించారు.

## పెనుకొండ ఛైర్మన్ అభ్యర్థిగా వైసీపీ నుంచి జంపు శ్రీనివాసులు నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఛైర్మన్ అభ్యర్థిగా జంపు శ్రీనివాసులు ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జంపు శ్రీనివాసులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు ప్రాంతాల్లో భూకబ్జాలు జరిగాయని ఆరోపించారు. వైసీపీకి అవకాశం కల్పిస్తే పెనుకొండ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కదిరి టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి మార్పుపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టత ...

అభ్యర్థి మార్పుపై ఎలాంటి అపోహలకు తావులేదు

పార్టీ ఆదేశాల మేరకే అభ్యర్థి మార్పు మనస్ఫూర్తిగా సహకరించిన డైమండ్ ఇర్ఫాన్...

టీడీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి అర్షియా బానుకు ప్రజల మద్దతు కోరిన ఎమ్మెల్యే కందికుంట....




కదిరి పట్టణమున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి మార్పుపై కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టతనిచ్చారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకే అభ్యర్థి మార్పు జరిగిందని, ఈ విషయంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని ఆయన వివరించారు. పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ డైమండ్ ఇర్ఫాన్ మనస్ఫూర్తిగా సహకరించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ ఐక్యత, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ నాయకులు, కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కదిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా టీడీపీ తరఫున అర్షియా బాను పేరును ప్రకటించిన నేపథ్యంలో, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కోరారు. అభ్యర్థి మార్పుపై అనవసర చర్చలకు తావివ్వకుండా, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రక్రియలో సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు షేక్ సమివుల్లా ...



**నంబులపూలకుంట, అక్టోబర్ 18 తెలుగు స్వరం బ్యూరో,** మండలంలోనిగౌకనపల్లి గ్రామంలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా గ్రామస్తులకు తలెత్తిన త్రాగునీటి సమస్యపై బిజెపి రాష్ట్ర నాయకులు, కదిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ సమివుల్లా వెంటనే స్పందించారు. గ్రామ ప్రజలు తాగునీటితో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి తక్షణమే కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయించి సమస్యకు పరిష్కారం చూపించారు. త్రాగునీటి సమస్యను సకాలంలో పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ షేక్ సమివుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు డీలర్ సుబ్బరాయుడు,పాలెం గంగులప్ప , టి. ఓబులేసు , రేపని నారాయణ , మోరం రామాంజుల రెడ్డి, లక్ష్మయ్య, నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మారుతి నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మారుతి నామినేషన్ దాఖలు చేశారు. ఆదివారం నామినేషన్ల ప్రక్రియలో భాగంగా ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మారుతికి వేదవ్యాస్ మద్దతుగా నిలిచారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తుండటంతో పెనుకొండలో రాజకీయ సందడి నెలకొంది. బీజేపీ తరఫున వార్డు అభ్యర్థిగా గెలుస్తామని మారుతి తెలిపారు.

## 15వ వార్డు టీడీపీ అభ్యర్థిగా హేమావతి కృష్ణమూర్తి నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో భాగంగా 15వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా హేమావతి కృష్ణమూర్తి నామినేషన్ దాఖలు చేశారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 15వ వార్డులో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలుపొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు పంపిణీ

**– కొండకమర్లలో నూతన వస్త్రాలు, మిఠాయి బాక్సులు అందజేత**



**ఓబుల దేవర చెరువు, అక్టోబర్ 19 (తెలుగు స్వరం):** దసరా పండుగను పురస్కరించుకుని పుట్టపర్తి నియోజకవర్గం, ఓబులదేవరచెరువు మండలం కొండకమర్ల గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు పంపిణీ చేశారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ నూతన వస్త్రాలు, మిఠాయి బాక్సులను అందజేశారు.పండుగ వేళ పారిశుద్ధ్య కార్మికుల పట్ల గౌరవాన్ని చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కార్మికులకు కానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్ అజాద్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ అబ్దుల్ రావూఫ్, కోటబజార్ భాస్కర్, శ్రీనివాసులు (శేషయ్యగారిపల్లి), బడిసిన్ సురేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ 22వ వార్డు టీడీపీ అభ్యర్థిగా చంద్రకాంతమ్మ నామినేషన్



**పెనుకొండ, అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో 22వ వార్డు నుంచి టీడీపీ అభ్యర్థిగా చంద్రకాంతమ్మ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు ఆమె నామినేషన్ అందజేసి ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని చంద్రకాంతమ్మ తెలిపారు.

## పెనుకొండ 7వ వార్డు వైసీపీ అభ్యర్థిగా షబిహా నామినేషన్



**పెనుకొండ, అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో 7వ వార్డు నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షబిహా ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. పెనుకొండ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, స్థానికంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

## పెనుకొండ 9వ వార్డు టీడీపీ అభ్యర్థిగా ఎం. గౌసియా నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ తరఫున 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా ఎం. గౌసియా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవసరమైన నామినేషన్ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తూ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు.

## పెనుకొండ 6వ వార్డు టీడీపీ అభ్యర్థిగా షేక్ జావిద్ భాషా నామినేషన్



**పెనుకొండ అక్టోబర్ 18 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ ఎన్నికల్లో 6వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ జావిద్ భాషా ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవకాశం కల్పిస్తే 6వ వార్డులో ప్రజల మద్దతుతో విజయం సాధించి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

## కె. శివరం వైయస్సార్సీపి ఎంపీటీసీ అభ్యర్థిగా తిమ్మాజమ్మ వీరభద్రకు అవకాశం.



**అమరాపురం అక్టోబర్ 18: తెలుగు స్వరం,** అమరాపురం మండలం కె. శివరం పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా తిమ్మాజమ్మ వీరభద్ర అభ్యర్థిత్వం ఖరారైంది. ప్రజాసేవే లక్ష్యంగా, గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలందించిన తిమ్మాజమ్మ వీరభద్రకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. గతంలో గ్రామ వాలంటీర్‌గా పనిచేసిన ఆమె గ్రామస్థాయిలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకుని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో తన వంతు కృషి చేశారు. యాదవ కులానికి చెందిన తిమ్మాజమ్మ వీరభద్ర గ్రామ ప్రజల సమస్యలపై అవగాహనతో, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారని పంచాయితీ అధ్యక్షుడు ఏసన్న, మాజీ సర్పంచులు చిత్తయ్యా, పేలుబండ ప్రసాదు, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, శివన్న నటరాజు డీలర్ మల్లికార్జున, విశ్వనాథు బలరాం శివకుమార్, శ్రీరామ్, మంజునాథ, రంగప్ప, అబ్జర్ బేగ్, పేలు బండ బసవరాజు బెట్టప్ప శ్రీధర్, రమేష్, కిట్టప్ప, తిప్పేస్వామి, బూతన్న, మంజునాథ, ఓంకార్, నాగేంద్ర, ముదిరప్ప, గుమ్మన్న, నాగరాజు లు తెలిపారు. ఆమె అభ్యర్థిత్వం ఖరారు కావడంతో కె. శివరం పంచాయతీలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఎన్నికలపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం అనే అంశాలతో కె. శివరం పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా తిమ్మాజమ్మ వీరభద్ర ప్రజల ముందుకు రానున్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881